
క్లుప్తంగా

సిద్ధి వినాయకుడికి పూజలు


సంపరలో కొలువైన సిద్ధి వినాయకుడు

పెదపూడి: సంపర గ్రామంలో ప్రసిద్ధి చెందిన సిద్ధివినాయ కునికి బుధవారం పంచామృతాభిషేకం , గరిక పూజలు చేశారు. అర్చకుడు ఖండవిల్లి హనుమం తాచార్యుల ఆధ్వ ర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామిని దర్శిం చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీక రించారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సీతానగరం: వార్షిక మరమ్మతుల కారణంగా మిర్తిపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గ్రామా లకు శుక్రవారం విద్యుత్ సరఫరా అం తరాయం ఏర్పడుతుందని రాజమహేంద్ర వరం రూర్ ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇం జనీర్ దాట్ల శ్రీధర్‌వర్మ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మిర్తిపాడు, ఉండేశ్వరపురం, ములకల్లంక, బొబ్బిల్లంక, కూనవరం గ్రామా లకు, అదే విధంగా ఉపకేంద్రం పరిధిలో వ్యవసాయ మోటార్లుకు, ఇండస్ట్రియల్ ఫీడర్‌కు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

కొంకుదురులో అన్నసమారాధన


అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులు

బిక్కవోలు: గణపతి నవరాత్రులు ముగింపు సందర్భంగా కొంకుదురు గ్రామంలోని అన్నస మారాధన నిర్వహించారు. బుధవారం చాకలి పేటలో పంచాయతీ వద్ద ఉన్నత గణపతి ఆలయం వద్ద దాతలు సహకారంతో కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలోని ఆలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి


ఊలపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మానవత సంస్థ ప్రతినిధులు

బిక్కవోలు: విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ముం దుకు సాగాలని స్థానిక విశ్వ మానవత సంస్థ వ్యవస్థాపకులు అల్లూరి శ్రీనివాస చౌదరి అన్నారు. బుధవారం ఊలపల్లిలోని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మవిశ్వాసం, సంపూర్ణ అభివృద్ధి, ఆరోగ్యం, మాస్టర్‌మైండ్ ఏకాగ్రత, విషయాలు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు మెడిటేషన్ చేయించారు. ఈ కార్యక్ర మంలోని పాఠశాల హెచ్ఎం కొవ్వూరి అమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు గొలుగూరి వెంకటరామారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ రైతులు, కూలీలు అప్రమత్తంగా ఉండండి

కడియం: మండలంలో చిరుతపులి సంచరి స్తున్న నేపథ్యంలో నర్సరీ రైతులు, కూలీలు అప్రమత్తంగా ఉండాలని సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. నర్సరీల నుంచి రెండు రోజుల పాటు మొక్కల లోడింగ్‌లు ఆపివే యాలని సూచించారు.

వేతన వెతలు


సత్యసాయి వాటర్ సరఫరా చేస్తున్న పాయింట్

- సత్యసాయి వాటర్ ప్రాజెక్టు సిబ్బందికి అందని జీతాలు
- మాట నిలబెటుకోని కూటమి ప్రభుత్వం
- వేతనాలు ఇవ్వకుంటే నీటిని నిలిపివేస్తామంటూ హెచ్చరిక

మధురపూడి: సక్రమంగా వేతనాలు అందక శ్రీస త్యసాయి వాటర్ ప్రాజెక్టు సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. సమయానికి జీతాలు అందకపో వడంతో ఇల్లు గడవడం కష్టంగా ఉందని ఉద్యో గులు ఆవేదన చెందుతున్నారు. సమస్యలపై కూటమి ప్రతినిధులకు వినతిపత్రాలిచ్చినా పరి ష్కారం కాకపోవడంతో సిబ్బంది ఉద్యమబాట పట్టనున్నారు. ప్రభుత్వం స్పందించకపోతే నీటిని నిలిపివేసి ఆందోళన చేస్తామని హెచ్చరిస్తు న్నారు.

ప్రజలకు రక్షిత మంచినీటిని అందించే ఉద్దేశంతో 2006లో శ్రీ సత్యసాయి వాటర్ పాజెక్టును ఏర్పాటు చేశారు. పురుషోత్తపట్నం పంపింగ్ స్కీమ్, ఏజెన్సీలోని కుట్రవాడ పంపింగ్ స్కీముల ద్వారా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 212 గ్రామాలకు తాగునీరందిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో 120 మంది సిబ్బంది చురుకైన పని విధానం వల్ల నాడు లక్ష్యం నెరవేరింది. కరోనా మహమ్మారి తర్వాత ఈ సంఖ్య తగ్గుముఖం పట్టింది.

కూటమి ప్రభుత్వానికి వినతి

సమస్య పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చారు. పర్యావరణ శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణలకు విజ్ఞాన పత్రాలను అందిం చారు. ఈ మేరకు వారు హామీ ఇచ్చారు. కాగా వంద రోజులు పూర్తయినప్పటికీ జీతాలందకపో వడంతో ఆందోళనను చేపట్టనున్నారు. గత కొంత కాలంగా చర్చలు జరుగుతున్నాయి. అయినప్ప టికీ పరిష్కారానికి నోచుకోలేదు. దీంతో పురుషో త్తపట్నం కేంద్రంగా నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు మెయింటినెన్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కట్టమూరి వీరబాబు, పశ్చిమగోదావరి జిల్లా గూడాల సమీపంలోని హుకుంపేట కేంద్రానికి చెందిన జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి వెంకటరామ సత్య వరప్రసాద్ ఆధ్వర్యంలో ఆందోళనను చేపట్టనున్నారు. సమ్మెకు ముందుగా ఇటీవల కలెక్టర్, సాగునీటి పారుదల శాఖ అధికారుల కార్యాలయాల వద్ద ధర్నా చేశారు. అధికారులకు వినతి పత్రాలి చ్చారు.


పురుషోత్తపట్నంలోని శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో..

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 270 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరికి జీతాలందక ఆ కుటుంబాలు అర్ధాకలి సమస్యతో కొట్టుమిట్టాడు తున్నాయి. తూర్పుగోదావరి జిల్లాలో 120 మంది పురుషోత్తపట్నం కుట్రవాడ కేంద్రాలుగా పనిచేస్తుం డగా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో హుకుంపేట కేం ద్రం గా 150 మంది కార్మికులు ఉన్నారు. వీరు 179 గ్రామాలకు తాగునీరందిస్తున్నారు. పురుషోత్త పట్నంలోని సత్యసాయి వాటర్ ప్రాజెక్ట్ ద్వారా సీతానగరం, కోరుకొండ, గోకవరం, దేవీపట్నం, రాజానగరం మండలాల్లోని 89 గ్రామాలకు నీరు సరఫరా జరుగుతోంది. అలాగే కుట్రవాడ ప్రాజెక్ట్ ద్వారా మారేడిమిల్లి, రంపచోడవరం, గంగవరం, అడ్డతీగల మండలాల్లోని 90 గ్రామాలున్నాయి. మొత్తం 179 గ్రామాలకు రక్షిత నీరందుతోంది.


అధికారుల అలసత్వం

అధికారుల అలసత్వం కారణంగానే జీతాల సమస్య అపరిష్కృతంగా ఉందని కార్మికులు భావిస్తున్నారు. గత కొంతకాలంగా జీతాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రతినిధులు చొరవచూపకపోవడంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా పరిష్కార చర్యలకు ప్రాధాన్యతి వ్వకపోవడంతో ఆందోళన చేపట్టనున్నారు. కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిం చడంతో అక్టోబరు ఒకటో తేదీ నుంచి సమ్మెబా టను చేపడుతున్నారు. దీనికి ముందు గత రెండు దఫాలుగా చర్చలు జరిగినా పరిష్కారం కాలేదు. దీనిలో భాగంగా (చివరిగా) ఈ నెల 27వ తేదీన సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారుల సమక్షంలో చర్చలు జరగనున్నాయి. ఈ చర్చలను బట్టి ఆం దోళన రూపాన్ని వెల్లడి చేయనున్నట్టు యూనియన్ నాయకులు తెలిపారు.

నీటి సరఫరా నిలిచిపోకుండా చూడాల్సిన బాధ్యత నాయకులదే

సత్యసాయి వాటర్ ప్రాజెక్టు సిబ్బంది సమ్మె బాటను పట్టకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం చొరవచూపాలి. ఆర్‌డబ్ల్యూఎస్, పంచా యతీరాజ్ శాఖల అధికారులు, సిబ్బందికి జరిగే చర్చలు సఫలీకృతం అయ్యేలా చేయాలి. సమ్మె జరగకుండా కార్మికుల జీతాలను పెంచి, సమస్య పరిస్కారానికి కృషి చేయాలి. గతంలో జీతాలందక పురుషోత్తపట్నం ప్రాజెక్ట్ వద్ద సెక్యూరిటీ గార్డుగా పని చేసిన ఎస్.శ్రీనివాసరెడ్డి ఆత్మహత్యకు గుర య్యాడు. అలాగే కరోనా మహమ్మారి సందర్భంలో ఐదుగురు కార్మికులు మృతి చెందారు. ఆయా కుటుంబాలకు ఎటువంటి సహాయక చర్యలు అం దలేదు. ఈ తరహా పరిస్థితి పునరావృతం రాకుండా చూడాలి.


అప్పులతో ఇబ్బంది పడుతున్నాం



కుటుంబ పోషణకు అప్పులు చేసి ఇబ్బం ది పడుతున్నాం. కార్మికులకు జీతాలను అం దించేందుకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కృ షి చేయాలి. కార్మికులకు అందించాల్సిన జీతా లను పాతపద్ధతిలో వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయాలి.

– కట్టమూరి వీరబాబు, ప్రాజెక్ట్ యూనియన్ అధ్యక్షుడు, దేవీపట్నం

పీఎఫ్, ఈఎస్ఐ కొనసాగించాలి



సత్యసాయి వాటర్ ప్రాజె క్టులో పనిచేస్తున్న సిబ్బందికి పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలి. జీతాలివ్వకపోవడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. చర్చల పేరిట ఆలస్యం చేయడం సబబు కాదు. సమస్య పరిష్కారనికి కృషిచే యాలి.

– ఇస్సాకు, యూనియన్ కార్యదర్శి, పురుషోత్తపట్నం

28న మండల సమావేశం

రాజానగరం: స్థానిక మండల ప్రజాపరిషత్ మీటింగ్ హాలులో మండల సర్వసభ్య సమావేశం ఈనెల 28న ఉదయం 10.30 గంటలకు జరుగ నుందని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఎంపీపీ మండారపు సీతారత్నం అధ్యక్షతన జరగ నున్న ఈ సమావేశానికి అధికారులంతా తగిన సమాచారంతో తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం

రాజానగరం: దివాన్‌చెరువులోని విజేస్ ఫార్మసీ కళాశాలలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్లోబెల్ హెల్త్ నీడ్స్ అనే అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.న రేంద్ర, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్‌వీవీ జగన్‌మోహ న్‌రెడ్డి, డీన్ డాక్టర్ కె.శ్రీనివాస్, చైర్‌పర్సన్ ఎస్. శకుంతల ప్రసంగించారు. హెచ్‌ఓడీలు డాక్టర్ బి.సునీల్‌కుమార్, డాక్టర్ ఎం.లక్ష్మీప్రసన్న, విద్యా ర్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

పెదపూడి: మండలంలో ఖాళీగా ఉన్న మూడు అంగన్‌వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఐసీడీఎస్ కాకినాడ అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ ఎ.జ్యోతి బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. మండలంలో కైకవోలు, పెద పూడి, జి.మామిడాద గ్రామాల్లో అంగన్‌వాడీ హెల్పర్ల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హులైన వారు వచ్చే నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరా లకు కాకినాడ అర్బన్ ప్రాజెక్టు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

సబ్ రిజిస్ట్రార్ల నియామకం

రాజానగరం: నియోజకవర్గంలోని మూడు మం డలాల్లోని సబ్ రిజిస్ట్రార్లను బదిలీ చేసిన ప్రభుత్వం ఆయా స్థానంలో కొత్త వారిని నియ మించింది. ఈ మేరకు రాజానగరానికి వి. వెంక టేశ్వర్లు, కోరుకొండకు వీవీఎస్‌వీ శ్రీనివాస్, సీతానగరానికి ఐహెచ్‌ఆర్కె ప్రసాద్‌లను నియ మించారు.

ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు

మధురపూడి పరిసర ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ ప్రశాంతి

మధురపూడి: కోరుకొండ మం డలంలోని మధురపూడికి చెందిన పంట పొలాల ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు చేప ట్టాలని కలెక్టర్ ప్రశాంతి అధికారు లను ఆదేశించింది. కోరుకొండ మండలం మధురపూడి పరిసర ప్రాంతాలను బుధవారం ఆమె పరిశీలించారు. విమానాశ్రయం నుంచి బయటకు వస్తున్న వర్షపు నీటి కారణంగా మధురపూడిలోని 16 ఎకరాల చెరువు నిండి, పరిసర పొలాలు ముంపునకు గురవుతున్నాయి. ఈ మేరకు ఈ నెల 22 వతేదీన సాక్షిలో 'ముంపు ముప్పు తప్పేదెప్పుడు' శీర్షికన ప్రచురితమైన కథనానికి కలెక్టర్ స్పందించారు. మధురపూడి వద్ద ఉన్న చెరువు కాలువ ఆక్రమణ లను వెంటనే తొలగించాలని అధికారులను ఆదే శించారు. రీ సర్వేచేసి, నివేదికను అందించాల న్నారు. ఈ సందర్భంగా రూటు మ్యాప్ ప్రకారం ఆక్రమణలు, పొలాలను పరిశీలించారు. దీనిలో భాగంగా రీ సర్వేచేయాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్డీవోకె.ఎల్ శివజ్యోతి, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ ఎస్.జ్ఞానేశ్వర రావు, కోరుకొండ తహసీల్దార్ వి.సుస్వాగతం, ఇరి గేషన్ డీఈ కె.ఆనందబాబు ఇతర అధికారులు పాల్గొన్నారు.


మధురపూడిలో రికార్డు ఆధారంగా పొలాలను పరిశీలించిన కలెక్టర్ ప్రశాంతి

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి


దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వెంకటరమణ తదితరులు

పెదపూడి: జి.మామిడాడలో ఏకాత్మత మానవతా వాదం సిద్ధాంతకర్త, పండిట్ దీన్‌దయాళ్ ఉపా ధ్యాయ జయంతిని బుధవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి బీజేపీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీజేపీ జిల్లా నమామి గంగా ప్రముఖ్ కన్వీనర్, అనపర్తి నియోజకవర్గం కో కన్వీనర్ మురముళ్ల వెంకటరమణ మాట్లాడుతూ దేశం కోసం సర్వస్వాన్ని సమర్పించి, సమాజ హితా నికి దీన్‌దయాళ్ కృషి చేశారన్నారు. దేశ పునరుద్ధ రణలో ఆర్థిక, సామాజిక అంశాలు జోడించి ముం దుకు వెళ్లాలని సూచించారన్నారు. నవ భారత నిర్మాణానికి కృషి చేశారన్నారు. దీన్‌దయాల్ 1939లో ఆర్ఎస్ఎస్‌లో చేరి కీలకపాత్ర పోషించా రన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి హరినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సుభద్రంపేటలో దీన్ దయాళ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ తాతారావు


సుభద్రంపేటలో..

రంగంపేట: పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సర్పంచ్ కూటి సాయితాతారావు అన్నారు. మం డల పరిధిలోని సుభద్రంపేట గ్రామంలోని శక్తి కేం ద్రంలో బుధవారం పండిట్ దీన్ దయాళ్ జయం తిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ తాతారావు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృ ద్ధే ధ్యేయంగా, ఆధ్యాత్మికతే ఆలంబనగా మహర్షి దీన్ దయాళ్ ఉపాధ్యాయ మానవతా వాదాన్ని ప్రబోధించారన్నారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పేపకాయల రామచంద్రరావు, బీజేపీ నాయకుడు పాపారావు తదితరులు పాల్గొ న్నారు.


మహిళలకు టోల్‌ఫ్రీ నంబర్లపై అవగాహన

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర ఆర్కే సూచించారు. మహిళా సాధికారత విభాగం ఆధ్వ ర్యంలో »నేను మీకు తెలుసా? అవగాహన కార్య క్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భం గా ప్రిన్సిపల్ రామచంద్ర 100, 108, 181, 112, 1098, 139, 1930 టోల్‌ఫ్రీ నంబర్ల వినియోగం పై అవగాహన కల్పించారు. అతిథిగా విచ్చేసిన స్పెషల్ మహిళా జైలు సూపరింటెండెంట్ వసంత మాట్లాడుతూ మహిళలు సమాజంలో శక్తివంతు లుగా మారాలని, మనోధైర్యం పెంచుకోవాలని, ఆత్మవిశ్వాసం అలవర్చుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసాల బారిన పడకుండా విద్యార్థినులు జాగ్రత్తగా ఉండాలన్నారు. రిటైర్డ్ అడ్వకేట్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ అధ్యక్షురాలు బి.పద్మావతి సోషల్ మీడియాలో అమ్మాయిలు పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిం చారు. అనంతరం విద్యార్థినులకు పుస్తకాలను బహూకరించారు. కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ అన్నపూర్ణ, అకడమిక్ కోఆర్డినే టర్ డాక్టర్ రాజేశ్వరి, మహిళా సాధికారత కోఆర్డినేటర్ డాక్టర్ సురేఖ, టీం సభ్యులు, అధ్యా పకులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్సు సంబరాలు ప్రారంభం


కొంకుదురులో చెకుముకి పరీక్షలు జరుగుతున్న దృశ్యం

బిక్కవోలు: విద్యార్థులలో సైన్సుపై అభిరుచిని పెం పొందించడానికి శాస్త్రీయ ఆలోచనలు కలిగించడా నికి చెకుముకి సైన్స్ సంబరాలు ఎంతోగానో దోహదపడతాయని చెకుముకి బిక్కవోలు మండల కన్వీనర్ కొప్పిశెట్టి శ్రీకృష్ణసాయి అన్నారు. బుధ వారం ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్సు సంబరాలను కొంకుదురు ఉన్నత పాఠశాలలో ప్రారంభించినట్టు తెలిపారు. మండ లంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో 8, 9, 10 తరగతులు విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నట్టు తెలిపారు. విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలోని పడాల ఈశ్వర్‌రెడ్డి, వలీషా, సత్యనారాయణ, శిరీషా తదిత రులు పాల్గొన్నారు.


సీతానగరం ప్రభుత్వ హైస్కూల్లో చెకుముకి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

సీతానగరం: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠ శాల స్థాయి చెకుముకి పరీక్షలు నిర్వహించినట్టు చెకుముకి మండల కన్వీనర్ కన్నూరి సతీష్‌బాబు తెలిపారు. బుధవారం సీతానగరం ప్రభుత్వ హైస్కూ ల్‌తోపాటుగా వంగలపూడి, చినకొండేపూడి, రఘుదేవపురం, బొబ్బిల్లంక, మిర్తిపాడుల్లోని జిల్లా పరిషత్ హైస్కూళ్లు, ఐదు ప్రైవేట్ పాఠశాలల్లో చెకు ముకి పరీక్ష జరిగాయన్నారు. మండలంలో 527 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారని అన్నారు. ప్రతి స్కూల్ నుంచి 8, 9, పదో తరగతిలలో మొదటి వచ్చిన ముగ్గురుని వచ్చే నెల ఒకటిన జరిగే మండల స్థాయి పోటీలకు హాజరవుతారని చెకు ముకి మడల కన్వీనర్ సతీష్‌బాబు తెలిపారు.

ఈ-కేవైసీ నూరుశాతం పూర్తి చేయాలి

బిక్కవోలు: ఖరీఫ్ ధాన్యం త్వరలో మార్కెట్‌లోకి రానుందని, రైతులు ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని విక్రయించాలంటే తప్పని సరిగా నూరుశాతం ఈ-కేవైసీ పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ చిన రాముడు అన్నారు. మండ లంలోని బిక్కవోలు రెవెన్యూ కార్యాలయం వద్ద బుధవారం గ్రామ వ్యవసాయ సహాయకులు, వీఆ ర్వోలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు పంటకు సంబంధిం చిన ఈ-కేవైసీ నూరుశాతం పూర్తయ్యిందని, రైతుల ఈ-కేవైసీ కూడా నూరుశాతం చేయాలని సూచించారు. ధాన్యం విక్రయాలలో సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం మిల్లర్లతో జరిగిన సమావేశంలో మాట్లా డుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా గోనె సంచులు ఇవ్వాలని సూచించారు. గతంలో జిల్లా పరిధిలో ధాన్యం కొనుగోలు చేయాలని నిబంధ నలు ఉండేవని, ఇప్పుడు అటువంటివేమీ లేవని తెలిపారు. ధాన్యం విక్రయాలలో రైతులకు ఎలాం టి సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. పందలపాకలో బాణసంచా తయారీ కేంద్రం లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకున్న నేప థ్యంలో ఆ స్థలాన్ని, ఇతర పరిస్థితులు పరిశీలిం చారు. కార్యక్రమంలోని తహసీల్దార్ రమణి, డీటీ కృష్ణ, ఆర్ఐ నందకిషోర్ పాల్గొన్నారు.


పందలపాకలో బాణసంచా తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ చినరాముడు

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'


కుమారప్రియం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏవో మణిదీప్


పండ్ల తోటలను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారులు


కోటి గ్రామంలో రైతులకు సూచనలిస్తున్న అధికారులు

పెదపూడి: రైతులకు ఆధునిక వ్యవసాయ శాస్త్రీయ పరిజ్ఞానాన్ని, వ్యవసాయ పథకాలను రైతు ముం గిట చేర్చేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం దోహదపడుతుందని మండల వ్యవసాయశాఖ అధికారి టీ.వీ.ఆర్.మణిదీప్ అన్నారు. కైకవోలు, కుమారప్రియం గ్రామాల్లో సర్పంచులు నూని పట్టా భిరామన్న చౌదరి, బిరదా వెంకట సత్యనారాయణ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా మణిదీప్ మాట్లాడుతూ రైతులకు పంటల స్థితిగతులను తెలియ చేసి, పంటల యాజమాన్యంపై తగు నిర్ణయాలు తీసుకునేలా రైతులను తయారు చేస్తామన్నారు. ఏఈఓ సత్యనారాయణస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటలలో పొలంబడి

రాజానగరం: మండలంలోని శ్రీకృష్ణపట్నం, పుణ్య క్షేత్రంలలో మండల వ్యవసాయ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో బుధవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మామిడి, జీడిమామిడి, సీతాఫలం , తదితర పండ్ల తోటలను సందర్శించి, సీజనల్ వారీగా సోకే వివిధ రకాల తెగుళ్లు, వాటి నివార ణపై రైతులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్, ఉద్యాన శాఖ అధికా రులు ఎ.దుర్గేష్, దివ్యశ్రీ, వ్యవసాయాధికారులు షేక్ ఖాసిమ్, రామ్మోహనరావు, సహాయకులు సం తోష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విధానం ద్వారా పంట అధికోత్పత్తి

మధురపూడి: శాస్త్రీయ సాగు విధానం ద్వారానే పంట అధికోత్పత్తిని సాధించగలమని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎస్.మాధవరావు అన్నారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం కోటి, మునగాల గ్రామాల్లో నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన రైతులకు అవగాహన కల్పిం చారు. రైతులు సస్యరక్షణ చర్యలను చేపట్టడంతో తెగుళ్లు నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమం లో ఏరువాక జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెం కటనర సింహరావు మాట్లాడుతూ వర్షాల్లో సాగు నీటి ద్వారా బ్యాక్టీరియా తెగులు వ్యాపిస్తో ం దన్నారు. దానిని సాగునీరు ఎరువుల యాజమా న్యపద్ధతుల ద్వారా నివారించవచ్చ న్నారు. కార్య క్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, నాయ కులు, రైతులు పాల్గొన్నారు.

సీతానగరం మండలంలో..

సీతానగరం: మండలంలో రఘుదేవపురం, చినకొం డేపూడిల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈకార్య క్రమంలో జిల్లా వ్యవసాయాధికారి డాక్టర్ ఎస్.మా ధవరావు పాల్గొని రైతులు పంటల సాగుపై అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌సీ ఏడీఏ జే రామలక్ష్మి, ఏఓ కె.సూర్యరమేష్, ఏఈఓ పీవీ శ్రీని వాస్, వీఏఎలు చేతన్, ప్రియ, శివ, భరద్వాజ్, భష రీస్ సహాయకులు చక్రదర్, రైతులు పాల్గొన్నారు.

వరిలో దోమపోటు నివారణ చర్యలు చేపట్టాలి

రంగంపేట: ప్రస్తుత ఖరీఫ్‌లో వరి పైరుకు దోమపోటు, ఆకుఎండు తెగులు ఎక్కువగా ఉంద ని, వాటి నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి కె. శ్రీనివాసరావు రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో బుధవారం మండలంలోని చంద్రేడు, పెదరా యవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవ సాయ, ఉద్యాన శాఖల అధికారులు తొలుత పం టలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం వరిపైరు ఈనిక దశలో ఉందన్నారు. దోమపోటు, ఆకుఎండు తెగులు సోకిన పైరుకు నివారణ చర్యలు చేపట్టకపోతే పిలకలు ఎండిపోయి వెన్నులు సరిగా ఏర్పడవన్నారు. ఫలితంగా తాలు గింజలు ఏర్పడ తాయన్నారు. దోమపోటు నివారణకు ఎసిఫేట్ 75 శాతం ఎకరానికి 300 గ్రాములు, ట్రిఫిలిమ్ 20 ఫైరిమ్ 10 శాతం ఎకరానికి 94 మిల్లీలీటర్లు నీళ్లలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఆకుఎండు తెగులుకు రాకముందే సూడోమోనాస్ ఎకరానికి కేజీ చొప్పున పిచికారీ చేయాలన్నారు. ఇక ఎలుకల నివారణలో భాగంగా నూకల్లో కలిపిన బ్రోమోడ యోలిన్ మందును రైతులకు సరఫరా చేశారు. పామాయిల్ మొక్కలను నూరు శాతం రాయితీపై అందిస్తామని ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు. డ్రిప్, స్ప్రింక్లర్లు సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. అలాగే టోటల్ మిక్స్‌డ్ రేషన్, పశుకిసాన్ క్రెడిట్ కార్డు స్కీముల గురించి పశుసంవర్థక శాఖ అధికా రులు వివరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతిని ధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



చంద్రేడులో రైతులకు పంటలపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు